

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 281 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 08, సెప్టెంబర్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








# రంగులు మార్చడమే రాచరికమా

అబద్దాలన్నిటిని నిజాయితీలా భావిస్తున్నారు హోరించి వేస్తాయి జాగ్రత్త

నిజాయితీకి నామరూపం ఉందా

అవినీతిపరులంతా వ్యవస్థలకు అగాద శత్రువులు.

అసాశ్వతమైన అధికారాన్ని రాజభోగంల అనుభవిస్తున్నారు.

మంచి చేయడం కన్నా చెడు చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నారు.

మేలు చేసి పేరు తెచ్చుకోవాల్సిన వాళ్ళు కీడు చేస్తూ గొప్పోళ్ళు అనుకుంటున్నారు.

అబద్ధాలు ఆడటంలో రాటు తేలిపోతున్న అధికారులు.

నోరు తెరిస్తే అబద్ధాలే మాట మార్చడం ఊసరవెల్లి రంగులతో సమానం.

అవినీతి సంపాదన కోసం అంతులేని స్థాయికి దిగజారి బతుకుతున్నారు.

సొంత కుటుంబాలను అ అవినీతి రొంపుల్లో దింపుతున్న అధికారులు.

సాదరణ అధికారత్వాన్ని కొనసాగిస్తున్న వాళ్ళు కంటికి కనిపించడం లేదు.

హాస్టల్స్ దోపిడీలో అధికారులకు వాటాలు ఉంటున్నాయా! : డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

మంచి రోజులు రావాలంటే ముందు కొన్ని చెడ్డ రోజులతో యుద్ధం చేయక తప్పదని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.రాజకీయమైన అధికారమైన ఏ వ్యవస్థలో చూసిన ప్రతి ఒక్కరికి గడ్డు కాలాలు తప్పకుండా ఉంటాయన్నారు.అన్నింటిని మించి పోరాటాలు చేసే వాళ్లకు అన్ని ప్రమాదకరమైన రోజుల్లోనే జీవించగలరని గుర్తుకు చేశారు.రంగులు మార్చడమే రాజరికమా అంటూ అవినీతి సంపాదన కోసం ఊసరవెల్లి తరీకాలో రంగులు మారుస్తూ దిగజారిపోయి బతుకుతున్న మనుషులు,అధికారులు రాజకీయ నాయకులు,పెద్ద మొత్తంలో కలరన్నారు.నేటి దినాల్లో నిజాయితీ అనే మాటకు నామరూపం లేదని అబద్దాలలో మునిగి తేలయాడడమే నిజాయితీల సమాజానికి సహకరిస్తున్నామని ఉన్నత హోదాలో కొనసాగుతున్న దుండశక్తులను జాగ్రత్తగా పసిగట్టాలన్నారు.పూటకొక అబద్ధాలాడే

- మిగతా 3లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

రేవంత్ రెడ్డి కీలక సమావేశం

సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు

సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో పెరిగిన రాజకీయ ఉత్కంఠ

3



## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్

సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ

కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య

సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే

- మిగతా 2లో..



### హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వేళ విషాదం

ఇద్దరు మహిళల మృతి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

నగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మహిళలు మృతి చెందగా, ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లతో సహా ఐదుగురు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. గుల్జార్ హౌస్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున 4:20 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గణేశ్ నిమజ్జన బందోబస్తులో భాగంగా డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ బృందం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు అతివేగంగా కారు నడుపుతూ పోలీసు జీపును బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న కశ్వి (20) అనే యువతి అక్కడికక్కడే మరణించింది. కారులో ఉన్న మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడగా, వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లకు కూడా

- మిగతా 3లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో 'విందు' రాజకీయాలు!

సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక

ఎన్డీఏ నుంచి రాధాకృష్ణన్, విపక్షాల నుంచి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ

సోమవారం నాడు ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

న్డీఏ ఎంపీలకు ప్రధాని మోదీ ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు

విపక్ష అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత ఒవైసీ

జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి

3



# ప్రజాస్వామ్యం కోసం వేదిక ఇచ్చారు.. స్పందన ఎక్కడ?





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ప్రభుత్వాన్ని మనం ప్రజల సేవకుడిగా చూడాలని నేర్పారు. దేశ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని అందించాల్సిందేనని భావిస్తాం. అందుకే ప్రతి కుటుంబం తన ఆదాయంలో కొంత భాగాన్ని పన్నుల రూపంలో చెల్లించి, ప్రభుత్వంపై నమ్మకంతో జీవిస్తోంది. తన సమస్యను చెప్పుకు నేందుకు, తన కష్టాలను వినిపించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేదికలు ఉన్నాయని నమ్ముతూ ముందడుగు వేస్తుంది. గ్రామాల్లో నీటి సమస్య వచ్చినా, పట్టణాల్లో విద్యుత్ నిలిచిపోయినా, ఆసుపత్రిలో మందులు అందక బాధపడుతున్నా, స్కాలర్‌షిప్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా ఇలా ఎన్ని సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈమెయిల్ ఐడీలు, టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశారు. కానీ వాటి వలన ఎటువంటి స్పందన ఉండటం లేదు ఫిర్యాదు చేసిన తర్వాత రోజులు, వారాలు గడిచినా పరిష్కారం లేకపోవడం అనుభవంగా మారుతోంది. సమస్య ఎక్కడికి వెళ్లిందో కూడా తెలియని పరిస్థితులు చాలాచోట్ల కనిపిస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సేవలు పేరు కోసం మాత్రమేనా? సమస్యను వినేందుకు ఉన్న నెంబర్లు కేవలం రూపకల్పనగా మిగిలిపోయాయా? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి మనసులో కలుగుతున్నాయి.ప్రజల బాధను పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యాలయాలు వ్యవహరించడంతో నమ్మకం క్రమంగా తగ్గుతోంది. ప్రతి వ్యక్తి చెల్లించే పన్నుల ద్వారా ప్రభుత్వ సేవలపై ఆధారపడుతూ జీవిస్తాడు. అలాంటి సమయంలో స్పందన లేకపోతే నిరాశ ప్రభుత్వం పై నమ్మకం పోతుంది.అలాంటప్పుడు సమస్యను పరిష్కరించుకునేందుకు మధ్యవర్తులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, వ్యవస్థపై అసహనం పెరిగి, సామాజిక సంక్షోభంగా మారుతుంది.ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో మాత్రమే పరిమితం కాదు. రోజువారీ సేవల ద్వారా, సమస్యలపై స్పందించే విధానాల ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. అధికారుల పని కేవలం ఆదేశాలు ఇవ్వడం కాదు ప్రజల మాట విని, తక్షణంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవడం ముఖ్యమైన బాధ్యత. ఒక ఫోన్ కాల్‌కు కూడా సమాధానం అందని పరిస్థితిలో ఉన్న కార్యాలయాలు ప్రజల సమస్యలను పరిష్కరించగలవా? అనే ప్రశ్న ఎన్నో చోట్ల మారుమ్రోగుతోంది. స్పందించక పోవడం వల్ల ప్రజలు అసహనంతో నిండిపోతున్నారు. మధ్యవర్తుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సేవలపై విశ్వాసం తగ్గిపోతోంది. ఇది వ్యక్తిగత సమస్యగానే కాదు, సమాజ స్థాయిలో ప్రభావాన్ని చూపే పెద్ద సంక్షోభంగా మారుతోంది. న్యాయంగా సేవలు అందకపోతే సామాజిక అసమానతలు, అసంతృప్తి, నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉంది.ప్రభుత్వానికి ప్రజల నుండి వినిపిస్తున్న సమస్యను వినాలి సమస్యను తెలిపిన తర్వాత కనీసం స్పందన ఇవ్వడం కూడా కష్టంగా మారితే, ప్రభుత్వం నిజంగా ప్రజల కోసం పనిచేస్తుందా? పేరు కోసం మాత్రమే ఈ సేవలను అందిస్తున్నదా? అనే ప్రశ్నలు సామాన్యుల మనసుల్లో కలుగుతున్నాయి. ఫిర్యాదులను సమయానికి స్వీకరించేలా, పారదర్శకంగా వాటి స్థితిని తెలియజేసేలా వ్యవస్థను బలపరచాలి. అందుబాటులో ఉన్న నెంబర్లు పనిచేస్తున్నాయా? సమాధానాలు అందుతున్నాయా? సమస్యలను వినేందుకు అధికారులు శ్రద్ధ చూపుతున్నారా? అన్నది కేవలం కార్యాలయాల పనిగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి గౌరవం పెరుగుతుంది. ప్రజలు కూడా నమ్మకంతో ముందడుగు వేయగలరు.ఇప్పటికైనా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి, ప్రతి ఫిర్యాదును గౌరవంగా స్వీకరించేలా వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉంది.ప్రజల మాట వినాలి టోల్ ఫ్రీ నెంబర్లు కు మెయిల్స్ కి వెంటనే స్పందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అప్పుడే ప్రభుత్వం నిజమైన సేవకుడిగా నిలబడగలదు. లేనిపక్షంలో నిరాశతో ప్రభుత్వంపై నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.



సోరుపాక అనిల్ కుమార్
కాకతీయ విశ్వవిద్యాలయం

## వరంగల్ కమిషనరేట్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**జై భీమ్ న్యూస్, వరంగల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన ప్రక్రియ పూర్తి చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారులి శుక్రవారం ప్రారంభమైన, ఈ నిమజ్జన కార్యక్రమం ఈ రోజు ఉదయం చిన్న వడ్డేపల్లి చెరువులో చివరి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6619 విగ్రహాలు నిమర్జనం కాగా ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2766, ఈస్ట్ జోన్ పరిధిలో 2190, వెస్ట్ జోన్ పరిధిలో 1963 గణేష్ విగ్రహాలు వివిధ చెరువుల్లో నిమజ్జనం చేయబడ్డాయి. నిమజ్జన కార్యక్రమంతో శోభా యాత్ర ను ప్రశాంతంగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో శ్రమించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేస్తూ, అలాగే ఇతర ప్రభుత్వ విభాగాలకు అధికారులు, సిబ్బంది పని అభినందనీయమని. అలాగే పోలీసుల నిబంధనలు పాటిస్తూ నవరాత్రి, నిమర్జనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి కావడంలో పూర్తి స్థాయిలో సహకరించినందుకు గణేష్ నవరాత్రి నిర్వాహకులు, అన్ని వర్గాల ప్రజలకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ. డాక్టర్ కడియం కావ్య






**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ, రాఘవేంద్ర కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీచర్ లతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది అని అన్నారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీ పడకుండా పని చేస్తానన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత విజయానికి కాకుండా విద్యార్థుల, సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు ఏకమై సంస్థగా తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. ఇంకా మహిళలు పురుషులతో పోల్చుకుంటే డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉండటం వారి ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య సేవల లభ్యతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. మహిళ లు సాధికారతతో పాటు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటల్ గ్యాప్‌ను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు టీచర్లను ఎం.పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, ఐ.ఎన్.టీ.యూ. సి కూర వెంకట్, టీ.జీ.ఎస్.పి.టీ. యూ ఫౌండర్ ముజీబ్ ఖాన్, ప్రెసిడెంట్ ఫర్జానా తాసీమ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటిలో నిలిచిపోయిన బస్సు ప్రయాణికులను సురక్షితంగా చేర్చిన ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్



**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ నగరంలో కొద్దిసేపటి క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా వరంగల్ ప్రాంతాల్లోని అండర్ బ్రిడ్జి కింద భారీగా వర్షం నీరు చేరుకోవడంతో బస్సు ఒక్కసారిగా ఈ నీటిలో బస్సు వరద నీటిలో చిక్కి నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్ షకూర్ తన సిబ్బందితో కలిసి తాళ్ల సహాయంతో ప్రయాణికులకు సురక్షితంగాగా బయటకు రప్పించారు.



## చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగం అయ్యాయి.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించారు. విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తిని మెచ్చిన దాస్యం వినయ్ భాస్కర్, ఆ చిన్నారుల మండపాన్ని ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు. కాగా ఆ చిన్నారులను ఆదివారం రోజున వడ్డేపల్లి ఇంటికి పిలిపించి వారిని అభినందించారు. ఆ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు. చిన్నారులకు బహుమతిగా జామెట్రి బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్, చాకొలెట్స్ అందించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షిత, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష్, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ క్యాడెట్లు హన్మకొండ లోని చారిత్రాత్మక దేవాలయాల సందర్శన





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

2.09.2025 నుండి 13.09.2025 వరకు పిటిసి మమ్నూర్‌లో ఇక్కడ జరుగుతున్న ఈ.బి.ఎస్.బి -1 శిబిరం, క్యాడెట్లను బీహార్, తెలంగాణ జంట రాష్ట్రాల గురించి తమ జ్ఞానాన్ని మెరుగుపరుస్తుంది. పై రెండు రాష్ట్రాల నుండి 600 మంది క్యాడెట్ల ప్రభావవంతమైన బలం ఉన్న శిబిరం సాంస్కృతిక విలువల మార్పిడికి మరియు ప్రాంతీయ భాషలను తీయటానికి ఒక వేదికగా మారుతోంది. క్యాంప్ కమాండంట్కోలోనెల్ సచిన్ అన్నారావ్ నింబాల్కర్ క్యాడెట్లు ప్రాంతీయ భాషలను ఎన్నుకోవడం, వాటిలో ప్రాథమిక సమావేశాలను కలిగి ఉండటానికి నేర్చుకోవడం ప్రారంభించిన విధానాన్ని ప్రశంసించారు. రెండవ అధికారి డి. వెంకటేష్ చేత మార్గనిర్దేశం చేయబడినది క్యాడెట్లు కూడా వరంగల్ యొక్క ప్రఖ్యాత కవి బోమెరా పోథనా యొక్క పద్యాలను నేర్చుకుంటున్నారు. క్యాడెట్లు వరంగల్ పట్టణంలోని చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సెంటిల్ రంజారై, శిక్షణా అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సన్‌హేర్ మన దేశ వారసత్వం గురించి తెలుసుకోవడానికి క్యాడెట్లు ఆసక్తి చూపిన విధానాన్ని ప్రశంసించారు. ఇతర సిబ్బంది సబ్‌డార్ మేజర్ జే. రామ్‌సింగ్ మహేలా, ప్రీమ్ చౌరాసియా, క్యాంప్ అడ్జుడెంట్ కెప్టెన్ సదానంధం, మూడవ ఆఫీసర్ సజాని, సరిత, అంజీ, తదితరులు. పాల్గొన్నారు.

# లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ను కాపాడుకుందాం!

**9న వరంగల్‌లో లంబాడీల శాంతి ర్యాలీకి తరలిరావాలి**

**లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల వైఖరి స్పష్టం చేయాలి : లంబాడి జేఏసీ పిలుపు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారు. లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారు. శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారు. కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే.!

రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేర్చాయి అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హెూదా దక్కింది.

**ఎస్టీ హెూదాను కాపాడుకుందాం !**

తెలంగాణలో 30 లక్షల వరకు ఉన్న లంబాడి గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకపడున్నారు. అక్షరాస్యతలో 30 శాతానికి మించి లేరు. విద్యా ఉపాధిలో లో 6శాతం లోపే ఉన్నారు, మెజార్టీ తండాలకు నేటికి ప్రాథమిక పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్ వాడి కేంద్రాలు లేని లేవు, మెజార్టీ లంబాడి బిడ్డలకు పక్క గృహాలు లేవు. తండాల్లో అంతర్గత రోడ్లు మురికి కాలలు అసలే లేవు. నేటికిని లంబాడి బిడ్డలు ఇతర వర్గాల చేతిలో మోసాలకు వివక్షతకు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో లంబాడీలు ఎస్టీ హెూదాను కోల్పోతే భవిష్యత్తు ఆగామ్య గోచరమే అవుతుంది. కనుక లంబాడీల ఎస్టి హెూదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ సంతకం కావాలి శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి మండలానికి నియోజకవర్గానికి జిల్లాలకు రాష్ట్ర స్థాయి వరకు ఐక్యతను చాటుకోవాలి శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా మన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు పోరాటం సాగిస్తాము.

**ప్రభుత్వం, రాజకీయ పార్టీల వైఖరి స్పష్టం చేయాలి**

ఎస్టీ రిజర్వేషన్ కాపాడుకునేందుకు మొదటి దశలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఈనెల 9న లంబాడీల శాంతి ర్యాలీ వేల మందితో నిర్వహించి ప్రభుత్వ ప్రభుత్వ వైఖరితో పాటు అన్ని రాజకీయ పార్టీల వామపక్షాల వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తాము. ఈ సమావేశంలో తెలంగాణ లంబాడి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ సమన్వయ కర్త జాటోత్ కిషన్ నాయక్, జై సింగ్ రాథోడ్, వి ఎన్ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ వసంత్ నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, తరం సోత్ అనసూయ, బానోత్ వెంకన్న నాయక్, సమ్మయ్య రాథోడ్, ధరం సూట్ జగ్రామ్ నాయక్, ధరావత్ రామచంద్ర నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, సిద్దు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, సుధాకర్ నాయక్, గోపి సింగ్ నాయక్, ధరావత్ బాలు నాయక్, భూక్య సారయ్య నాయక్, బానోత్ ఈరియా నాయక్, బోడ లచ్చు శ్రీజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రంగులు మార్చడమే రాజరికమా

మొదటి పేజీ తరువాయి

అధికారులు లక్షల సంఖ్యలో పెరిగిపోయారన్నారు.ఏం మాట్లాడుతున్నాము ఏం చేస్తున్నామో కనీసం ఆలోచన లేకుండా ప్రవర్తించడం కూడా గొప్పతనం లాగానే ఫీలవుతున్నారన్నారు.వ్యవస్థల కొరకు నిజాయితీగా పాటుపడే అధికారులను సమాజం గౌరవించుకొని తీరాలన్నారు.ప్రతి వ్యవస్థలో ఎక్కడో ఒకచోట పరిజ్ఞానం కలిగిన అధికారి ఒకరు ఉంటారని కేవలం అలాంటి వాళ్ళ ద్వారానే సమాజానికి వ్యవస్థలకు మేలు జరుగుతుందని అలాంటి అధికారులు వ్యవస్థలను వదిలేస్తే పరిస్థితులు ఏమైపోతాయో మేధావులకు కూడా అంతుచిక్కదన్నారు.ఆడపిల్లల మానాలతో చెలగాటాలాడే వాళ్లకు అధికారుల అండ పుష్కలంగా లభిస్తుంది అనడంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ప్రభుత్వ హాస్టల్స్ లలో జరుగుతున్న అఘాయిత్యాలను ఆయా అధికారులే దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారన్నారు.

తెలంగాణ ప్రభుత్వ గురుకులాలు ప్రభుత్వ హాస్టల్స్ లలో జరుగుతున్న అవినీతి దోపిడీకి కారకులెవరో కండ్ల ముందు తిరుగుతున్నప్పటికీ అధికారుల దురుసుతనం అధికారుల అహంకారం పైపెచ్చుకు చేరిపోయి అలాంటి అధికారుల సహకారం అందిస్తూ ప్రభుత్వ సొమ్ము నిలువు దోపిడీలా దోచుకునే అధికార దోపిడీదారులకు నిండుకుండలా తోడ్పాటునందిస్తూ వాళ్లకు అండగా నిలబడి నిజాయితీని కనపరుస్తున్నామని ప్రకటించుకోవడంలో ఎంత సిగ్గుమాలిన గొప్పతనం దాగిందో నేడు ప్రభుత్వ వ్యవస్థలలో అధికార హెూదాలో కొనసాగుతున్న అధికారులందరూ ఆత్మగౌరవంపై ప్రమాణం చేసుకోవాలన్నారు.ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రభుత్వాధికారులు చేస్తున్న అవినీతి పనులను పసిగడుతూ రిక్కి నిర్వహించి దాడులు చేస్తూ అవినీతి అధికారుల శాతాన్ని నియంత్రించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుంటే మరోవైపు పెద్ద పెద్ద అధికార హెూదాలు కలిగి అవినీతినే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్న అధికారులు భయం బాతా లేకుండా విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారన్నారు.వాళ్లు అవినీతికి పాల్పడడమే కాకుండా కుటుంబ సభ్యులను కుటుంబ తరాన్ని మొత్తం అవినీతి రొంపిలో దింపి తరాన్ని మొత్తం నాశనం చేస్తున్నారన్నారు.ఎంత అవినీతికి పాల్పడిన మమ్మల్ని ఎవ్వరేం చేయలేరు అనే అహంకారం మాత్రం నేటి దినాల్లో మొండితనంగా మారిపోయిందని అలాంటి వాళ్లను దగ్గరకు తీసుకొని మెచ్చుకోవడంలో ఉన్నత అధికారులు ప్రభుత్వ పెద్దలు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఐక్యంగా సహకరిస్తూ సమాజాన్ని ప్రభుత్వాన్ని ప్రభుత్వ వ్యవస్థలను పూర్తిగా అవినీతి మాయం చేసి నిర్వీర్యం చేసే పనిలో నిబగ్నమైపోతున్నారన్నారు. ఏ ప్రభుత్వ శాఖలో చూసిన అధికారిక కోటరీలన్నీ రోజు రోజుకు రంగులు మారుస్తూ జీవితాలను కొనసాగిస్తుంటే చివరకు అధికారులు కూర్చున్న కుర్చీలు కూడా అధికారుల మోసాలను చూసి మధనపడుతున్నాయన్నారు.అధికారుల అహంకారానికి పరాకాష్టగా అవినీతి పేరుకు పోతుండడంతో నిజాయితీకి నామరూపం లేకుండా పోతుందని హెచ్చరించారు.కేవలం రెండు మూడు సంవత్సరాల పదవుల కోసం గింతటి దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు ఇంతగనం దిగజారి బతకాలా అంటూ తీవ్రంగా విమర్శించారు.ఒకవైపు లక్షల రూపాయల్లో ప్రభుత్వాలు జీతాలు చెల్లిస్తున్నప్పటికిని హద్దులేని అవినీతిని కొనసాగిస్తూనే రాజకీయ నాయకుల కన్నా ఎక్కువగా అబద్ధాలకు మరిగారని తీవ్రంగా విమర్శించారు.ఉద్యోగ ధర్మంలో నీతిని ప్రదర్శించడం అనేది కత్తి మీద సాముల మారిపోయిందని నేటి రాజకీయాల్లో రాజకీయ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అబద్ధపు మాటలతో కాలం ఎట్లైతే గడుపుతున్నారో ప్రభుత్వ అధికారులు కూడా అదే తరహాలో నిజాయితీని మరిచి అబద్దాలకు ఎగబడుతూ వ్యవస్థలను మోసగిస్తూ సమాజాన్ని మోసగిస్తూ చక్కటి సూటులేసుకొని తాగుబోతుల కన్నా ఎక్కువ వీరంగాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.మనం చేసే మోసాలు మన పిల్లల పిల్లలకు కూడా తగులుతాయని జాగ్రత్త సుమీ మర్చిపోకండి అంటూ హెచ్చరించారు.ఎవనికి వాడే గొప్ప అనుకుంటే సమాజం గిట్లెందుకు తగలెడుదన్నారు.వ్యవస్థల బాగోగుల కొరకు ఇచ్చిన మాటకు కట్టుబడి నీటి మాటలతో నిజాయితీగా పనిచేసే అధికారులను వ్యవస్థలతో పాటు ప్రభుత్వాలు ప్రజలు కూడా గౌరవిస్తారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ అవినీతి దోపిడీలో అధికారులకు వాటాలు ఉన్నాయా అంటూ నేటి పాలకుల తీరు ప్రశ్నార్థకంగా మారిపోయిందన్నారు.బ్రోకర్

గాళ్లనంతా గ్రూపులుగా జమచేసి గురుకులాల హాస్టల్స్ ను ప్రభుత్వ హాస్టల్స్ ను విశ్వవిద్యాలయాల హాస్టల్స్ ను నిండా ఉంచుతూ ....స్థాయికి మించి దోచుకోవడం తోపాటు ఉన్నతాధికారులను రాజకీయ నాయకులను సహకార పాత్రులుగా వాడుకుంటూ అవినీతి నిరోధక శాఖ కన్నుగప్పి కరెన్సీ నోట్ల సంపాదనతో తల తల మెరుస్తూ కలకలలాడుతున్నారన్నారు.ఏ రంగంలో చూసిన అక్రమార్కులు అవినీతిపరులకు పెద్దపీట వేయడంలో అధికారుల పాత్ర చాలా క్రియాశీలకంగా కొనసాగుతుందని దానివల్ల ఉన్నతాధికారులను,వాళ్లను నియమించిన ప్రభుత్వ పెద్దలను, రాజకీయ నాయకులను, ప్రజలు నమ్మే ఆస్కారం లేకుండా పూర్తిగా అనుమానించే స్థాయికి అధికారత్వపు నిజాయితీ దిగజారి పోతుందన్నారు.నిజాయితీ నియమాలతో కొనసాగాల్సిన విద్యావ్యవస్థలను గాలికి వదిలేసిన ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్నాయన్నారు. అధికారులు ఆడుతున్న అబద్దాలతో విద్యార్థులకు మేలు జరిగే ఆస్కారం లేకుండా పోతుండగా ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితిలో ఎదురవుతున్నాయన్నారు. వైద్యశాఖ నిజాయితీ ఉన్నట్టా లేనట్టా అంటూ సూటిగా ప్రశ్నించారు. అబద్దాలకు ఢోకాలేని అధికారులు అంతా పెద్దపెద్ద పదవులతో పరిపాలనలో కొనసాగుతూ ఆడిందే అబద్ధం పాడిందే పాపకుసుము సంపాదననే రీతిలో రంగులు మార్చడం మాటలు మార్చడం రాజనీతి తెలివిలా భావిస్తున్నారన్నారు.నీతిని పక్కనపెట్టి నిజాయితీని పక్కనపెట్టి అవినీతిని అక్రమాలను కొనసాగించే కాడ కులం మతం భేదం గోత్రం మర్మం ఏమీ లేకుండా జీవిస్తున్నారన్నారు.రంగులు మార్చడం రాజరికపు జీవితంలో ఫీలవుతున్నారని దుయ్యపడ్డారు.మంచి అన్న మాట దేవుడు గుర్తించునేమోగాని మోసాలలో మాత్రం నెంబర్ వన్ స్థాయికి ఎప్పుడో చేరిపోయామన్నారు.ఉన్నతాధికారుల పేర్లను ఉచ్చరిస్తూ ప్రభుత్వ పెద్దల పేర్లను ఉచ్చరిస్తూ ప్రభుత్వ వ్యవస్థలో నీతిమాలిన మాటలు మాట్లాడుతూ 95 శాతం అధికారులు అబద్దాలకు మరిగారని దాన్ని కూడా ఒక అద్భుతమైన శిల్పకలలా అనువదించుకుంటున్నారన్నారు. నిజాయితీని కొనసాగించలేని అధికారులు నాయకులు ప్రభుత్వాలు నామరూపం లేకుండా పోయాయని గుర్తించడంలో విఫలమవుతున్న పెద్దలందరూ నిజాయితీకి నామరూపం లేకుండా జీవిస్తున్నారని మాత్రం ముమ్మాటికి వాస్తవమన్నారు.అధికారం ఉన్నంతకాలం మనల్ని ఎవరేం చేయలేరులే అనుకొని జీవించగలుగుతున్నాం తప్ప అధికారంలో కొనసాగిస్తున్న లోపాలు తప్పిదాలు అవినీతి అక్రమాలు అసత్యపు మాటలు అన్యాయపు మాటలు అబద్ధాల మూటలు అక్రమ ఆధారాలు అవినీతి లెక్కలు జీవితాంతం వెంటాడుతాయన సంగతిని మాత్రం మర్చిపోవద్దన్నారు.గడ్డు రోజులను ఎదుర్కొన్నోళ్లంతా గొప్పోళ్ళు ఈ లోకంలో ఎవ్వరూ లేరన్నారు.అబద్దాలను వీడండి నిజాయితీగా బతకండని సూచించారు.

# హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వేళ విషాదం

స్వల్ప గాయాలయ్యాయి. కారులో మొత్తం ముగ్గురు యువతులు సహా ఐదుగురు యువకులు ఉన్నారని, వారంతా మద్యం సేవించినట్లు పోలీసులు గుర్తించారు. వాహనం నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, లంగర్ హౌస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో, బషీర్‌బాగ్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న ఓ జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందింది. గుడిమల్కాపూర్‌కు చెందిన రేణుక (35) అనే కార్మికురాలు రోడ్డు దాటుతుండగా, నిమజ్జన ఊరేగింపునకు చెందిన ఓ వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి కార్మికులు సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు వాహనం డ్రైవర్ గజానంద్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# హసన్ పర్తి వారాల కులసంఘం నూతన కమిటీ ఎన్నిక




**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి వారాల కుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఆదివారం ప్రకటించారు. మండల కేంద్రంలోని వారాల కుల సంఘం భవనంలో ఆదివారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పావుశెట్టి నర్సింహరాములు, కందుకూరి సంజీవ్ ఆధ్వర్యంలో హసన్ పర్తి వారాల కుల సంఘం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర బాధ్యులు పావుశెట్టి వెంకటేషం, గుండమీది రవీందర్లు హాజరుకాగా ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పావుశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శిగా గుండమీది కృష్ణమోహన్, కోశాధికారిగా గుండమీది రాజేందర్, ఉపాధ్యక్షులుగా గుండమీది విజయ్ మోహన్, కందుకూరి శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా కనపర్తి అశోక్, పాపిశెట్టి ప్రవీణ్, జోనల్ కౌన్సిలర్గా గంట నాగేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా గౌరిశెట్టి సురెం దర్, కొండమీది సంతోష్, గంట జలందర్, పాపిశెట్టి జితెందర్, నన్నెంశెట్టి మహేష్, మోలుగూరి శారధ, పాపిశెట్టి అభిలాష్, అమిరిశెట్టి శ్రవణ్కుమార్, ముక్త మహేష్, దాసరి బాలరాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

**రేవంత్ రెడ్డి కీలక సమావేశం**

**సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు**

**బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు**

**అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు**

**సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో పెరిగిన రాజకీయ ఉత్కంఠ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఉన్న మార్గాలపై వారు లోతుగా మంతనాలు జరిపారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది. తదుపరి ఏం జరగనుందనే విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో 'విందు' రాజకీయాలు!

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సమయం దగ్గరపడటంతో దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. సెప్టెంబర్ 9న జరగనున్న ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ, విపక్ష ఇండియా కూటముల మధ్య హెూరాహెూరీ పోరుకు రంగం సిద్ధమైంది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా హైదరాబాద్‌కు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎన్నికల ముందు తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు, తమ ఐక్యతను ప్రదర్శించేందుకు రెండు కూటములు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి. ఇందులో భాగంగా, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సాయంత్రం పార్లమెంట్ అనెక్స్‌లో ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. ఈ సమావేశం ద్వారా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర్ణ మద్దతును పునరుద్ఘాటించాలని విపక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మద్దతు ప్రకటించడం గమనార్హం. "తెలంగాణ ముఖ్యమంత్రి నాతో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. గౌరవనీయమైన న్యాయ నిపుణుడు, మన హైదరాబాదీ అయిన ఆయనకు మేము మద్దతిస్తాం" అని ఒవైసీ 'ఎక్స్' వేదికగా తెలిపారు. మరోవైపు, ఎన్డీఏ కూటమి కూడా తమ అభ్యర్థి, తమిళనాడుకు చెందిన బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ విజయం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. సెప్టెంబర్ 6వ తేదీ కల్లా ఢిల్లీకి చేరుకోవాలని బీజేపీ తమ ఎంపీలందరినీ ఆదేశించింది. పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా అదే రోజు రాత్రి బీజేపీ ఎంపీలకు విందు ఇచ్చారు. దీనికి కొనసాగింపుగా సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఎన్డీఏ ఎంపీల కోసం పార్లమెంట్ ప్రాంగణంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు ముందు రోజు, అంటే సెప్టెంబర్ 8న సాయంత్రం, ప్రధాని నరేంద్ర మోదీ తన అధికారిక నివాసంలో ఎన్డీఏ ఎంపీలకు విందు ఇచ్చి కూటమి బలాన్ని చాటనున్నారు. ఆరోగ్య కారణాలతో జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ రహస్య బ్యాలెట్ ద్వారా నూతన ఉపరాష్ట్రపతిని ఎన్నుకోనుంది.




# Dr. BARIGELA SHIVA

**B.A, LLB, MCJ**

Jai Bheem TV Founder & Chairman

Human Rights Anti Corruption Association South India - Chairman

Telangana State President - All India Editors Association

Telangana State Vice President - All India Buddist Forum

Contested MP (Warangal - TG & Varanasi - UP)

Contested MLA (Kamareddy, Telangana)